శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మహాశక్తి చైతన్య రథయాత్రను ప్రారంభించిన నారాయణ



**నెల్లూరు ఆగస్టు 4, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని నగరంలోని 3, 4వ డివిజన్లలో నగర నియోజకవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిల ఆధ్వర్యంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నారాయణ ఇంటి గోడలకు మహాశక్తి చైతన్య రథయాత్ర గోడ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహానాడు మహిళల కోసం తీసుకున్న నిర్ణయాలు అద్భుతమన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న పిల్లలందరికి రూ.15వేలు వంతున ఏడాదికి ఆ ఇంటి యజమానురాలు ఖాతాలోకి నేరుగా జమ చేస్తారన్నారు. దీంతో ఇంట్లోని ప్రతి బిడ్డ చదువును అభ్యసించవచ్చున్నారు. ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తానని, అలాగే మహిళలందరికి బస్సు ప్రయాణం ఉచితంగా కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించింది కూడా టీడీపీయేనని గుర్తుచేశారు. రాష్ట్రం నేడు అప్పులో కూరుకుపోయిందని, ప్రజలపై పన్నులభారం పడుతోందని, పన్నులభారం తగ్గించాలంటే చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే అది సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కువ్వారపు బాలాజీ, పనబాక భూలక్ష్మి, కప్పిర రేవతి, తాళ్ళపాక అనూరాధ, పొత్తూరు శైలజ, శ్రీదేవి, కమ్మ కళ్యాణి, కొమారి విజయ తదితరులు పాల్గొన్నారు.

## 13వ డివిజన్‌లో డ్రైయిన్ పనులకు శంకుస్థాపన



**నెల్లూరు సిటీ, ఆగష్టు 4,ప్రభాతవార్త** నెల్లూరు సిటీ 13వ డివిజన్‌బాలాజీ నగర్ బ్యాంకు కాలనీలో 35 లక్షల రూపాయలతో డ్రెయిన్ నిర్మాణ పనులకు మాజీ మంత్రి, సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జునతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ బ్యాంకుకాలనీలో ఎంతో కాలంగా డ్రెయిన్ సమస్య ఉందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న సమయంలో తమ దృష్టికి వచ్చిన రోడ్లు, డ్రెయిన్ సమస్యలకు పరిష్కారంగా నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ప్రతి డివిజన్‌కు రూ.60లక్షల నుంచి కోటి రూపాయల వరకు అదనంగా కేటాయిస్తున్నామన్నారు. రూ.1.50 కోట్లతో నాలుగు పార్కుల అభివృద్ధికి టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఇప్పటికే యలమవారిదిన్నె, బలిజపాలెంలో పార్కుల సుందరీకరణను పూర్తి చేస్తామని, మిట్టపాలెం పార్కు నిర్మాణం పూర్తి చేయబోతన్నామన్నారు. స్థానికంగా 18 ఎకరాల భూ మి బ్లాక్ లిస్టులో ఉన్న కారణంగా నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి ఈ భూమిని బ్లాక్ లిస్టు నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి ఈ భూమిని బ్లాక్ లిస్టు నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి భూ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ నాగార్జున డివిజన్లో స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ చేసిన డిప్యూటి డిఇఒ



**ఉదయగిరి ఆగష్టు 4 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని ఏపి రెసిడెన్షియల్ స్కూల్‌లో డిప్యూటి డిఇఒ పసుపులేటి రఘురామయ్య ఆఖస్మిక తనీఖి నిర్వహించారు.ఈ సంద్భర్భంగా స్కూల్‌కి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించిన ఆయన అవుట్ సోర్సింగ్ పద్దతిలో హిందీ అద్యపకురాలి డెమో క్లాస్‌ను నిర్వహించారు. అనంతరం స్కూల్ బోజన వసతి భవనాన్ని పరిశీలించిన ఆయన తగు సూచనలు చేశారు. గండిపాళెంలోని గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి హైస్కూల్‌ను తనీఖి చేశారు.ఈకార్యక్రమంలో వెంగళరావునగర్ ప్రధానోపాధ్యాయురాలు నూర్జాహాన్, రెసిడెన్షియల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మురళీకృష్ణా,తదితరులు పాల్గోన్నారు.

ఫోటో పంపడమైనది

## రాబోయేది టి.డి.పి ప్రభుత్వం...సోమిరెడ్డి జోష్యం



మనుబోలు,ఆగస్ట్4,ప్రభాతవార్తః2024ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుందని మాజీమంత్రి వర్యులు తెలుగుదేశంపార్టి ప్యాలెట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జోష్యం చెప్పారు.మండలంలోని అక్కంపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం పూండ్ల రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైకాపానుండితెలుగుదేశంలోకి చేరినవారికి చంద్రమోహన్‌రెడ్డి కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్బంగ జరిగిన బహిరంగ సభలో సోమిరెడ్డి ప్రసంగించారు.తమప్రభుత్వం అదికారంలోకి రాగానే దేగపూడి బండేపల్లి కాలువ పూర్తిచేసి ప్రజలకు కనిపిస్తానని బరోస ఇచ్చారు.రాజకీయంలో వుండేది ప్రజలకు సేవచేయడానికి,సంక్షేమ అబివృద్ది కార్యక్రమాలు చేయడానికని చెప్పారు.అందుకు బిన్నంగ సర్వేపల్లి నియోజకవర్గం దుర్మార్గంగ తయారైందని ఆరోపించారు.తాను కడప,రాజంపేట పార్టీ ఇన్‌చార్జ్‌గ వుంటున్నానని అక్కడ ఎపుడు ఎలాంటి దుర్మార్గపు పనులుండవని మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో దుర్మార్గాలకు ఒడిగడుతున్నాడని విమర్శించాడు.పొదలకూరు మండలంలో తనసొంత నిధులతో మినరల్ వాటర్‌ప్లాంటు పెట్టిస్తే మంత్రి కాకాణి వాటిని ఆపేసిప్రజలకు త్రాగునీరు లేకుండా చేశారని ఆరోపించారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు చేయకుండ 100కోట్లు అవినీతి జరిగిందని తెలిపారు.తమ ప్రభుత్వం అదికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగ బస్సులలో ప్రయాణ సౌకర్యం,ఆడబిడ్డలకు18వేలు,తల్లికి వందనం 30వేలు,ఏడాదికి మూడు సిలిండర్‌లు చంద్రన్న భీమా,చంద్రన్న పెండ్లికానుక కొనసాగిస్తామని చెప్పారు.పూండ్ల రామ్మోహన్‌రెడ్డి ,దశరదరామిరెడ్డి,రామచంద్రారెడ్డిలకు తెలుగుదేశంపార్టీ కండువాలనుకప్పి సోమిరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే మోపూరు శ్రీనివాసులరెడ్డి,చెంచయ్య,కందలి శ్రీనివాసులు,వెంకటరమణయ్య,కంద్రాతి వెంకటరమణయ్యాలు తెలుగుదేశంపార్టీలో చేరారు.ఆగ్రామ టి.డి.పి నాయకులు ఏలూరు కోదండరామిరెడ్డి,ఎస్.కె అమీర్‌భాష,తుమ్మలచెర్ల ఆంజనేయులు,ఇనమడుగు పెంచల్‌రెడ్డి, ఇనమడుగు వేణుగోపాల్‌రెడ్డి,నేతృత్వంలో సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి,బొమ్మి సురేంద్ర తెలుగుదేశంపార్టి అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి,గుమ్మడి రాజాయాదవ్,పచ్చిపాల రామిరెడ్డి,చేరెడ్డి కోదండరామిరెడ్డి,వర్దినేని మస్తాన్‌నాయుడు,శివుడు రాజాగౌడ్,చెన్నూరు సుదీర్‌రెడ్డి,వెడిచర్ల వెంకటరమణారెడ్డి,తిక్కవరపు వెంకటేశ్వరరెడ్డి,యాళ్ళ యానాదినాయుడు,ఎం రఘురామయ్య,రామకృష్ణ పాల్గొన్నారు.అక్కంపేట గ్రామంలో చాలా రోజులుగ తెలుగుదేశంపార్టీలోకి చేరేందుకు చేసిన ప్రయాత్నాలు ఫలించాయి.పానాయుడు,ప్రభాకర్,బొద్దులూరు మల్లికార్జుననాయుడు,కలికి సుధీర్‌రెడ్డి,రాయపాటి కిరణ్‌కుమార్,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లూరు ఆగస్టు 4, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను గర్భి ణీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరో గ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ నెల్లూరు జిల్లాలో 19 వాహనాలను ప్రభుత్వం సమ కూర్చడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా జనవరి 2023 నుండి జులై మధ్యలో 4167 మంది బాలింతలను సురక్షితంగా వారి ఇం టికి తరలించడం జరిగిందన్నారు. ప్రసవం జరగడానికి ఇంటి వద్ద హైరిస్క్ గర్భిణీలకు ఆసుపత్రికి కూడా ఉచితంగా ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సమాచారాన్ని ఆశ, ఏఎన్ ఎంలు,ఎంఎల్‌హెచ్‌పిలు అందరికితెలియచేసి హెచ్ ఆర్‌పిడబ్ల్యూ, ఎస్‌ఏపిడబ్ల్యూలు తల్లిబిడ్డ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా తల్లిబిడ్డ ఆరోగ్యమే ధ్యేయంగా పని చేయాలని ఆయన ఆదేశించారు.

## జోరుగా మట్టి తవ్వకాలు.. సొమ్ము చేసుకుంటున్న నేతలు





**కందుకూరు,ఆగస్టు4,ప్రభాతవార్త** కందుకూరు డివిజన్‌లో మట్టి తవ్వకాలు ఊపందుకుంటు న్నాయి. అనుమతిలేకుండానే చెరువులు,దొరువు లు, కాలవగట్లును తెగ్గొట్టి మట్టిని తీసుకుని వెళ్తున్నారు .వివిధ ప్రాంతాల్లో యద్దేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.గులక,చెరువు మట్టి,కొన్ని ప్రాంతాల్లో ఇసుకను సైతం స్థానిక నేతలు కొందరు ఇతర ప్రాంతాలకు తరలించి లక్షలాదిరూపాయలకు విక్రయి స్తున్నారు.నేతలకు మట్టి వ్యాపారం కాసులు కురిపిస్తోంది.గతంలో ఇలాగే కొందరు నేతలు మట్టి వ్యాపారాన్ని చేపట్టి లాభార్జన గటిస్తున్నారు.నేడు అదే మాదిరిగా ఎడాపెడాగా రవాణా చేస్తున్నా రు. గుడ్లూరు మండల మోచర్ల,రావూరు,చేవూరు చెరువుల్లో అనుమతిలేకుండానే యదేచ్ఛగా గత కొన్ని రోజులుగా మట్టిని ఎత్తుకునివెళ్తున్నారు.అదే మండలం దారకానిపాడు,గుండ్లపాలెం ప్రాంతాల్లో మన్నేరు కరకట్టను సైతం పెకిలించి ఇసుక,మట్టిని ఆ ప్రాంతవాసులు కొందరు ఇతర ప్రాంతాలకు ట్రాక్టర్లు,లారీల ద్వారా పంపించి అమ్ముకుంటు న్నారు.అదే మండలం పెదలాత్రిపి వద్ద సాగునీటి కాలువను చదును చేసి అక్కడ అధికార పార్టీ నేతలు మట్టిని విక్రయించి జేబులు నింపుకున్నారు. మండలంలోని లింగసముద్రం,తిమ్మారెడ్డిపాలెం ,ఆర్‌పాలెం ఇతర మన్నేరు ఇసుకను ఎత్తుకుని వెళ్తున్నారు. తాజాగా లింగసముద్రంలో జెసిబిని పెట్టి మట్టిని తవ్వుతున్న సంఘటనను ఆ ప్రాంత రైతులు వెళ్ళి ఎదుర్కొన్నారు.దీంతో అధికారపార్టీ నేత వెనుతిరిగారు.వలేటివారిపాలెం మండలంలోని కొన్ని ప్రాంతాల్లో చెరువుల్లో మట్టిని యదేచ్ఛగా రవాణా సాగిస్తున్నారు.కందుకూరు మండలంలో ఎటిసాలు గ్రామాల్లో మన్నేరు ఇసుకను తీసకుని వెళ్తున్నారు.ఉలవపాడు మండలం కరేడు,రాజుపాలెం, భీమవరం చెరువుల్లో జెసిబిని పెట్టి లారీల ద్వారా మట్టిని తీసుకుని వెళ్లి అమ్ముకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో సహజసిద్ధంగా ఏర్పడిన ఏర్లు,వాగులు,సాగునీటి కాలువల్లో ఇసుక,మట్టి,గులకను ఎత్తుకెళ్లడం ఈ ప్రాంతాల్లో అధికంగా కొనసాగుతోంది.ఇటీవల కాలంలో గత కొన్ని రోజులుగా యదేచ్ఛగా మట్టి వ్యాపారం కొనసాగుతున్నా సాగునీటి సంఘం రైతులు ఎన్ని ఫిర్యాదులు చేసినా రెవెన్యూ,పోలీసులు పట్టించుకోవడంలేదు.దీంతో కొన్ని ప్రాంతాల్లో మట్టిని తీసుకునివెళ్తున్న వాహనాలను ఆ ప్రాంత వాసులే అడ్డుకోవడం జరుగుతోంది.కందుకూరు ప్రాంతంలో ఎప్పుడు లేని విధంగా అక్రమ మట్టి తోలకం అధికంగా సాగుతోంది.

## న్యాయ సేవాధికార సంస్థల సేవలు సద్వినియోగం




**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** న్యాయ సేవాధికార సంస్థల సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నెల్లూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని ఆదేశాల మేరకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ సహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టడమే కాకుండా శ్రమ, ఖర్చుతో కూడిన పని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పేదరికం, సామాజికంగానూ, ఆర్థికంగానూ, వెనుకబాటుతనం ఉన్న పౌరులకు న్యాయపాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 1987వ సంవత్సరంలో న్యాయసేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించిందన్నారు. దేశవ్యాప్తంగా ఈ సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అందజేయాలని సంకల్పించిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేదిత చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ చట్టం గురించి కళాశాలలో చదివే విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాగింగ్ వలన విద్యార్థి భవిష్యత్తే అంధకారం అయ్యే పరిస్థితి ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ర్యాగింగ్‌పై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, సీహెచ్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ ఎస్. రవిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

**రాపూరు,ఆగష్టు04ప్రభాతవార్త** ఆర్టీసి అభివృద్దే లక్ష్యంగా సిబ్బంది అందరూ పనిచేయాలని నెల్లూరు ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అదామ్‌సాహెబ్ కోరారు. రాపూరు ఆర్టీసీ డిపోను,బస్టాం డ్‌ను ,గ్యారెజ్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. అర్టీసీఅభివృద్ధి కోసం ఆర్టీసీకి వున్న ఖాళీ స్థలాలను లీజుకు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నెల్లూరు జోన్‌కు సంబందించి నెల్లూరు,బాప ట్ల,ప్రకాశం,పలనాడు, గుంటూరులో వున్న 31 స్థలాలను 15 సంవత్సరాలపాటు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. మరో 9 స్థలాలను లీజుకు పిలి చేందుకు సిద్దంగా వున్నట్లు తెలిపారు. రాపూరులో 2 ఎకరాల స్థలంవుందని అవసరమైన వ్యాపారవెత్తలు ముందుకు వచ్చి అర్టీసీ ఆధికారులను సంప్రదిస్తే లీజుకు ఇచ్చేందుకు సిద్దంగా వున్నట్లు చెప్పారు. అలాగే అన్ని బస్టాండ్‌లలో స్థలాలను వ్యాపారాలకు లీజుకు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను ఆర్ అండ్ బీ అధికారులతో కలసి పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రంలో 1500 కోత్త బస్సులు కోనుగోలు చేసేందుకు ఆర్టీసి సిద్దంగా వుందని ఇందులో నెల్లూరు జోన్‌కు 400 బస్సులువస్తాయిన చెప్పారు. అవసరమైన అన్ని ప్రాంతాలకు రద్దీని బట్టి కోత్త సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ గ్యారెజ్‌లలో జనతా గ్యారెజ్ ఏర్పాటు చేశామని దీని ద్వారా అన్ని ప్రవేటు బస్సులు,లారీలు ఆర్టీసి గ్యారెజ్‌లలో తక్కువధరకు నిపుణులైన మెకానిక్‌ల ద్వారా రిపేరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ. 18లక్షల ఆదాయం వచ్చిందని, గడ ఏడాది రూ. 30 లక్షల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. జనతా గ్యారేజ్ స్కీంను ప్రవేటు బస్సుల యజమానులు, లారీ యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాపూరు నుండి శ్రీశైలం ,పెంచలకోన నుండి శ్రీ కాళహస్తికి బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈయన వెంటనెల్లూరు ఆర్‌యం వెంకటశేషయ్య, కార్గో మేనేజర్ ఇబ్రహీం,సీటిఈయం చిరంజీవి, డిపో మేనేజర్ అనీల్ కుమార్ ఇతర సిబ్బంది వున్నారు.

## పోలీసు కుటుంబాలకు చేయూత



**నెల్లూరు క్రైమ్, ఆగష్టు 4,ప్రభాతవార్త** విధి నిర్వహణలో మరణించిన ఇద్దరు పోలీసు కుటుంబాలకు రెండు అడిషనల్ కార్పస్, ఒక విడో ఫండ్ చెక్కులను అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి అందించారు. పి.కరిముల్లాఖాన్ అనంతసాగరం పీఎస్ నందు విధులు నిర్వహిస్తూ మరణించగా మృతుని భార్య రెహానాకు అడిషనల్ కార్పస్ ఫండ్ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. పి.రాము వి.సత్రం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ మరణించగా మృతుని భార్య సుధారాణికి విడో ఫండ్ రూ.50వేలు, అడిషనల్ కార్పస్ ఫండ్ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. కుటుంబ యోగక్షేమాలు, ప్రస్తుత పరిస్థితులను అడిషనల్ ఎస్పీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సదుపాయాలు వెంటనే వచ్చేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగదును జాగ్రత్తగా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలను జాగ్రత్తగా చదివించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎటువంటి సహాయమైనా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, నేరుగా వచ్చి కలవండని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శిరీష, జూనియర్ అసిస్టెంట్ ఎస్‌వీ అంజనీకుమార్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తోడు దొంగలు



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కరోనా సమయంతో పాటు నాలుగేళ్లుగా కనబడని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు తోడు దొంగలని, అటువంటి వారి మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజానీకం లేరని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కోవూరులోని దళితవాడ, తదితర ప్రాంతాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలో 78 సచివాలయాల పరిధిలో 90342 గృహాలను సందర్శించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలను కలుసుకోవడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వారిని ఏ మేర పథకాలు వచ్చాయో తెలుసుకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రిని తిట్టడమే ధ్యేయంగా పెట్టుకున్న వీరిరువురిని రానున్న ఎన్నికల్లో ప్రజలు తరిమి కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికల తేది దగ్గర పడే సరికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు కలుగులో నుంచి బయటకు వచ్చి ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. వీరు చేసిన విమర్శలను పట్టించుకునే పరిస్థితి లేదని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ఎన్నుకోవడమే ఖాయమని ప్రజలు ఇప్పటికే తీర్మానించుకున్నారన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ సక్రమంగా పనిచేస్తున్నా.. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనబడినట్లు పోలీస్ శాఖ పై విమర్శలు చేయడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. నిజాయితీగా పనిచేస్తున్న పోలీస్ శాఖను తాము అభినందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అధికారులు విధులు నిర్వహిస్తున్నా.. అటువంటి వారిని విమర్శించడం ఎంతవరకు సబబన్నారు. సొంత బాబాయ్‌ని ముఖ్యమంత్రి ఎందుకు చంపుకుంటారన్నారు. వ్యాపార లావాదేవీల వల్ల ఏదో జరిగితే దానిని కూడా ముఖ్యమంత్రికి అంటగట్టడం ఎంతవరకు సబబన్నారు. ఉదయం లేచింది మొదలుకుని ఇటువంటి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం తప్ప వానికి ఇంకేమి పనిలేదన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని ప్రజలు ఎప్పుడో దీనిని తీర్మానించారన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత ,, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ మైనుద్దీన్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి,, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారతే చంద్రన్న ధ్యేయం



**వింజమూరు, ఆగస్ట్4(ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళల సాధికారతే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులో నిర్వహించిన మహిళాశక్తి కార్యక్రమానికి హాజరైన బొల్లినేని ముందుగా టిడిపి జెండా దిమ్మెవద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నేతలు, మహిళలతో కలసి మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీపరిధిలోని చెర్లో తోట, పాతూరు తదితర ప్రాంతాల్లో టిడిపి మినీ మానిఫెస్టోలో ప్రవేశపెట్టిన మహాశక్తి కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు విరివిగా రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వ పాలనలో మహిళల సంక్షేమం అటుంచితే మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. 2024లో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమంది చదువుకు ఏడాదికి 15వేల రూపాయలుఅందిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి మహిళ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతులేకుండా పోయిందన్నారు. గతంలో టిడిపి అధికారంలో రాజకీయంగా మహిళలకు అనేక అవకాశాలు కల్పించిందన్నారు. మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహాశక్తి పథకంలో నాలుగు అంశాల ద్వారా మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నాయకులు కలివెలజ్యోతి, జయలక్ష్మి , అరుణ, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, అంకయ్య, తిరుపతాచారి, వాసునాయుడు, ఏగినేని శ్రీనివాసులునాయుడు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి



**నెల్లూరు, ఆగస్టు4 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలో చేప డుతున్న ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిగా పారద ర్శ కంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్ర వారం నగరంలోని స్థానిక ఆపార్టీ కార్యాలయంలో విలేక రుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్‌పై తమకు నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. సున్నా డోర్ నెంబ ర్‌పై సుమారు లక్షకు పైగా ఓటర్లును నమెదు చేసు కోవటమే దొంగ ఓటర్ల నమెదు కు ప్రత్యక్ష్య నిదర్శనమ న్నా రు. ఇప్పటికే అనేక వార్తా పత్రికల్లో ఈ వెరిఫికేషన్‌లో జరు గుతున్న మోసాలు, పనులపై వస్తున్న కథనాలను చూస్తుంటే విస్తు పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెరిఫికేషన్‌లో వాలంటీర్లను వినియోగించరాదు అన్న కోర్టుఉత్తర్వులు ఉన్నా కొన్ని ప్రాంతాల్లో అవి అమలు కావటం లేదన్నారు. స్థానికంగా ఉంటున్న వైకా పా నాయకులు అధికారులను భయపెట్టి వారి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు వీటిపై స్పందించి వాలంటీర్లను ఈ పనుల నుండి దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రమంత్రి అప్పల రాజు బహిరంగంగా సబలో తమకుఓటు వేసే వారిని ఉంచమని, లేని ఓట్లును తొలగించమని చెప్పటం ప్రజాస్వామ్యన్ని కూనీ చేయటమేనని ధ్వజమెత్తారు. చట్ట బద్ధత లేని వాలంటీర్ వ్యవస్థను వినియోగించి రానున్న ఎన్నికల్లో దొంగ ఒట్లను సృష్టించి గెలుపుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కేవలం సున్నా డోర్ నెంబర్‌పై లక్ష ఓట్లు నమోదు చేసిన వైకాపా నాయకులకు వైనాట్ 175 చాలా తక్కువ అని ఎద్దేవా చేశారు. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా సాగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం



**సైదాపురం ఆగష్టు 4 ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగ ణం రైతు భరోసా కేంద్రంలో గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులకు మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజనకు సంబందించి పచ్చరొట్ట విత్తనాలు అయిన జీలుగ, జనుము,పిల్లిపెసర వంటి సేంద్రియ కర్బనం పెంచేటివంటి విత్తనాలు 50 శాతం రాయితీతో రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మండలంలోని రైతులకు కావలసిన ఎరువులు మోతాదును కూడా ఉన్నతాధికారులతో తెలియపరచడం జరిగిందని అన్నారు.కమలపూడి సుబ్బారెడ్డి,వ్యవసాయసలహామండలి సభ్యులు ,సహాయకులు పాల్గోన్నారు.

## వేమలచేడులో తల్లిపాల వారోత్సవాలు



**సైదాపురం ఆగష్టు 4 ప్రభాతవార్త** రాపూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని మండలంలో ఉన్న వేమలచేడు గ్రామ సచివాలయంలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతు తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు పట్టించడం వలన ఎన్నో లాబాలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిరమ్మ,ప్రసన్న, వాణి, ధనమ్మ,సుబ్బరత్నమ్మ,ఎఎన్ఎంలు, 104 సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రక్షణ కొరకు పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

**సైదాపురం ఆగష్టు 4 ప్రభాతవార్త** మేమిద్దరం ప్రేమించుకున్నామని తమ కు రక్షణ కల్పించాలంటు సైదాపురం పోలీసులను ఓ ప్రేమజంట శుక్రవారం ఆశ్రయించింది. ప్రేమజంట వివరాల మేరకు సైదాపురం అరుందీయవాడకు చెందిన అనసనపల్లి శివ అనే యువ కుడు, చిట్టమూరు మండలం చల మత్తూరు గ్రామానికి చెందిన గుండు బోయిన కావ్య గత కొంతకాలం గా ప్రేమించుకుంటున్నారు. అయితే శివ ఎస్‌సి కులాని చెందిన వ్యక్తి కాబట్టి కావ్య యాదవ్ కులానికి చెందిన యువతి అయినందువలన తల్లిదండ్రులకు పెండ్లికి అంగీకరించకపోవడంతో వారు రక్షణ కోరేందుకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి వాసుదేవ, మాదిగ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్, వెంకటగిరి నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంగలపూరి సురేష్ మాదిగతో కలిసి శుక్రవారం సైదాపురం పోలీస్‌స్టేషన్‌ను రక్షణ కొరకు ఆశ్రయిస్తు సైదాపురం ఎస్ఐ చల్లా వాసుకి వినతి పత్రం అందించారు.



## తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు ఇవ్వాలి



బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లులు తప్పకుండా బిడ్డకు పా లు ఇవ్వాలని సూపర్‌వైజర్ ఉ మా సూచించారు.పంచేడు మె యిన్ అంగన్‌వాడీ సెంటర్‌లో తూర్పు హరిజనవాడ,ఎస్‌టి, అంతర్జాతీయ తల్లిపాల వారో త్స వాలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా తల్లులు ఎటువంటి ఆహారం తీసుకోవాలి అనే అంశంపై సూపర్‌వైజర్ వివరించారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని తద్వారా బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.ముర్రుపాలు పట్టిస్తే పిల్లలో వ్యాధి నిరోదకశక్తి పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు,గర్భవతులకు టిహెచ్ఆర్ కిట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మహిళాపోలీస్ ,అంగన్‌వాడీ టీచర్లు మస్తానమ్మ,మణమ్మ,యశోద ఆయాలు,తల్లులు,గర్భవతులు పాల్గోన్నారు.

## రావూరులో టీహెచ్ఆర్ పంపిణీ కార్యక్రమం



**ఇందుకూరుపేట, ఆగష్టు 4,ప్రభా తవార్త** మండలంలోని రావూరు పంచాయతీ పరిధిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రా లలోని గర్భవతులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా టీహెచ్ఆర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిధులుగా రావూరు సర్పం చ్ ఉడతా వెంకట శేషయ్య పా ల్గొన్నారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భవతులకు కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ వేడిగా ఉండిన భోజనం స్థానంలో టేక్ హోమ్ రేషన్ పేరుతో బియ్యం, కందిపప్పు, ఆయిల్, కోడిగుడ్లు, పాలు, రాగి పిండి, అటుకులు, బెల్లం, వేరుశనగ చిక్కీలు, ఎండుఖర్జూరం, పాలను టీహెచ్ఆర్ కిట్ రూపంలో వారికి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ, టీచర్స్ సునీల, విక్టోరియా, సీనమ్మ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఎస్ఎంసీ రామకృష్ణ, అంగన్‌వాడీ ఆయాలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ పశువైద్యశాలలో పశుసంవర్ధక శాఖ సమీక్షా సమావేశం



**ఇందుకూరుపేట, ఆగష్టు 4,ప్రభాతవార్త** ప్రాంతీయ పశువైద్యశాలలో శుక్రవారం డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ ఎం.నాగమణి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట, తోట పల్లిగూడూరు మండలాల పశు సంవర్ధకశాఖ సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా దూడల్లో బ్రూసెల్లా వ్యాక్సిన్ తెల్ల పశువుల్లో ఎల్ఎస్‌డీ వ్యాక్సిన్లు రైతు భరోసా కేంద్రాల సమీక్ష డాక్టర్లతో టార్గెట్లు, అచీవ్‌మెంట్స్ ఎంప్రాజెక్టు కింద చేపట్టిన వివిధ రకమైన పథకాల వివరాలు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు సెక్సిడ్ సెవెన్ మీద చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట డాక్టర్ బి.మురళీకృష్ణ, నెల్లూరు ఏడీ డాక్టర్ బీబీ సురేష్, రెండు మండలాల డాక్టర్లు పారా సిబ్బంది, ఏహెచ్ఏలు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని వ్యాపారం చేశారు

**నెల్లూరు సిటీ, ఆగష్టు 4,ప్రభాతవార్త** ప్రజా సంక్షేమం కోసం చేయాల్సిన అభివృద్ధిని వ్యాపారంగా మలుచుకుని కోట్ల రూపాయలు అర్జించారని మాజీ మంత్రి నారాయణపై సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. నెల్లూరు సిటీ 14వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక కారర్పొరేటర్, వైసీపీ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ పనులు అన్నింటిని 30శాతం మాత్రమే పూర్తి చేసిన ఘనత మాజీ మంత్రి నారాయణకే దక్కుతుందన్నారు. షిర్వాల్ టెక్నాలజీ పేరుతో వందల కోట్ల రూపాయల దోపిడికి పాల్పడ్డారని, ప్రజలపై రెండు లక్షల రూపాయల అధిక భారాన్ని మోపారని విమర్శించారు. ఎండ్ టు ఎండ్ పేరుతో రోడ్ల నిర్మాణాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. అభివృద్ధి అంతా తామే చేశామని ప్రగల్భాలు మాట్లాడటమే తప్ప చేసిందేమి లేదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ ఒక్క పనిని పూర్తి చేసిన దాఖలాలు లేవన్నారు. ఫ్లైవర్ నిర్మాణాన్ని తామే ప్రారంభించి తామే పూర్తి చేశామన్నారు. సర్వేపల్లి కాలువ, మైపాడు రోడ్డు తదితర నిర్మాణాలను ప్రారంభించి తామే పూర్తి చేశామన్నారు. సర్వేపల్లి కాలువ, మైపాడు రోడ్డు తదితర నిర్మాణాలను ప్రారంభించి పూర్తి చేశామన్నారు. నెల్లూరు సిటీ అభివృద్ధిలో ఎవరు ఏమి చేశారో చర్చకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్తమ్ ప్రతాప్‌రెడ్డి, మల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిగూడూరులో పర్యటించిన సమరసత వేదిక నేతలు



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 4,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా సమరసత వేదిక ఆధ్వర్యంలో మండలంలో శుక్రవారం పర్యటించారు. అక్టోబరు 8న వెంకటాచలం మండలం శ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి ఆశ్రమంలో నిర్వహించనున్న సమరసతా సమ్మేళనంలో భాగంగా స్థానిక కార్యాకర్తలను కలిసే క్రమంలో గ్రామాల నుంచి అధిక సంఖ్యలో సమీకరించేందుకు తాముపర్యటిస్తున్నట్లు సామాజిక సమరసత రాష్ట్ర నేత కోదూరు సత్యం తెలిపారు. ఈ పర్యటనలో సామాజిక సమరసత మండల అధ్యక్షులు రాధాకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి శంకరయ్య వేదిక నేతలున్నారు.

## స్థాయిని మించి విమర్శిస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుంది- సన్నారెడ్డి

**తోటపల్లిగూడూరు, ఆగష్టు 4,ప్రభాతవార్త** నీ స్థాయిని మించి విమర్శిస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవార టీడీపీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు గురువారం నెల్లూరు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై అనుచిత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాక్షేత్రంలో నిత్యం పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారం ఉన్నా లేకపోయినా బాధ్యతాయుతంగా పనిచేస్తున్న సోమిరెడ్డిపై స్థాయిలేని వ్యక్తులు గ్రామస్థాయికి పనికిరాని వారు, ఆక్వా రైతులకు చెందిన ఎంపెడలోన్ చెక్కులను పోర్జరీ చేసి తపాలా శాఖలో పనిచేస్తున్న పోస్ట్ మెన్ మృతికి కారకుడైన వ్యక్తి జన్కోలో చోరీకి పాల్పడిన వారు బీసీ కులానికి చెంది దొంగ సర్టిఫికేట్‌తో ఎస్సీ కులంగా చలామణి అవుతున్న వ్యక్తి మాజీ మంత్రి సోమిరెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. రాజకీయాలలో విమర్శలు హుందాగా ఉండాలి తప్ప స్థాయికి మించి ఏ అర్హత లేకుండా విమర్శలు చేయడం అజ్ఞానం అన్నారు. ఇప్పటికైనా వారి స్థాయిని మరచి విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కోణతం రఘుబాబు, ఉపాధ్యక్షులు పాకం వెంకయ్య, చింత సీతారామయ్య, ఇంగిలాల చైతన్యకుమార్, విశ్వేశ్వర్, ఊటుకూరు అవినాష్, మల్లిఖార్జున్‌నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు కమతం నాగేంద్ర, కటారి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహామండలి సమావేశం



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 4,ప్రభాతవార్త** మండలంలోని వరిగొండ-2 ఆర్‌వీ కండ్రిగ రైతు భరోసా కేంద్రం శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందుకూరుపేట ఏడీఏ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, దీని ఆధారంగా పంట భీమా, నష్టపరిహారం, ధాన్యం కొనుగోలు జరుగుతాయని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలైన జిలుగులు, జనుములను ఆర్‌బీకేల ద్వారా 50 శాతం రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌బీకేల ద్వారా వచ్చే ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట రాజ్‌కుమార్, ఏఏబీ చైర్మన్ శ్రీహరి, ఏఏబీ సభ్యులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.సుమంత్, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పాలనకు చరమగీతం పాడాలి




**ఆత్మకూరు, ఆగస్ట్4(ప్రభాతవార్త:**దేశంలో భారతీయ జనతాపార్టీ అవలంభిస్తున్న పాలనకు చరమగీతం పాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్ లో సిపిఐ నెల్లూరు జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికొరకు చంద్రబాబు నాయుడు ఇండియా కూటమిలో చేరాలన్నారు. బిజెపి అవలంభిస్తున్న పాలనకు చరమగీతం పాడాలన్నారు. రాష్ట్రంలో తిరిగి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియమించిందన్నారు. రా ష్ట్రంలో బిసి ఓటు బ్యాంక్ రాజకీయం చేసేందుకు రామచంద్ర యాదవ్‌కు మద్ధతునిస్తూ ఆయనకు వై కాటగిరి భద్రతను ఇచ్చి తెరచాటు రాజకీయం చేసు ఒదన్నారు. ఇక్కడ రామచంద్రయాదవ్‌ను ఉసిగొల్పి ఢిల్లీలో బిల్లులు ప్రవేశపెట్టే సమయంలో మద్ధతునిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌తో చేతులు కలిపి తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో బిజెపి ప్రవరిస్తుందన్నారు. సెక్యులర్ పార్టీలతో చేతులు కలిపి దేశరాజకీయాల్లో మరో మార్పును తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న ఇండియా కూటమిలో చేరాలని పిలుపునిచ్చారు. 140కోట్ల జనాభా లో దేశంలో ఉన్న 79శాతం సంపద అంతా దోపిడి దారుల చేతుల్లోనే ఉంది. దేశంలో తయారవుతున్న ప్రతి వస్తువుపై దోపిడి జరుగు తుంద న్నారు. కావున దేశంలో విప్లవాత్మకమైన పార్టీని ముందుకు తీసుకుపోయేందుకు అందరం కలిసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. బిజెపికి హిందువులపైన ప్రేమకాదన్నారు. తిరిగి బిజెపి అధికారంలోకి వస్తే సెక్యులర్ విధానం, లౌకిక విధానంకు ముప్పు ఉందన్నారు. అదే నిజం అయితదన్నారు. ఇందుకు ఉదాహరణ మణిపూర్ ఘటనే అన్నారు. ఈ విషయంలో హఙందూ,ముస్లిం, హిందూ క్రిస్టియన్‌కు ఈ రోజు అంతరంగిక యుద్ధం అన్నారు. కుకిలి-మైలిల ఘటన ఇందుకు నిదర్శనమన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలని ఆరోజు చెప్పినా ఎవరూ నమ్మలేదన్నారు. ప్రస్తుతం ఎన్‌డిఎతో ఉన్న 38పార్టీలు కూడా అర్థం చేసుకున్నాయన్నారు. వినాసనం, విధ్వంసకర పార్టీ ఈరోజు పాలిస్తున్నాయన్నారు. నేడు పూర్తిగా భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ , విద్యార్థి సంఘాలు, అఖరకు గణేష్ నిమజ్జన కమిటీలు కూడా విధ్వంసం సృష్టించే విధంగా ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేంద్రసాయి, సహాయ కార్యదర్శి మాలకొండయ్య, ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి యామాల మధు, జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించాలి



**వింజమూరు, ఆగస్ట్4(ప్రభాతవార్త:** మండలంలోని నల్లగొండ్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ గుహ మల్లీశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మెన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డిలు శుక్రవారం తిరుమలలోని తిరుమల, తిరుపతి దేవస్థానం ఇఒ ధర్మారెడ్డిని కలిసి విన్నవించారు. ఆలయానికి అవసరమైన కోనేరు జీర్ణోద్ధరణకు, కళ్యాణకట్ట, ధ్యానమందిరం ఏర్పాటుకు సుమారు 1.20కోటి రూపాయలు ప్రతిపాదనలు పంపామనితిరుమల , తిరుపతి దేవస్థానం చైర్మెన్ వై.వి.సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డిలు తమ అభ్యర్ధనను పరిగణలోకి తీసుకొని నిధులు మంజూరు చేయాలని కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కావాలి




**మర్రిపాడు, ఆగస్ట్4(ప్రభాతవార్త:** ఆత్మకూరు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజ ల భాగస్వామ్యం కావాలని ఆత్మకూరు సిఐ జి.వేణు కోరారు. మర్రిపాడులోని పోలీస్‌స్టేషన్ శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మర్రిపాడు మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా శాఖా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామ న్నారు. నెల్లూరు - కడప సరిహద్దు ప్రాంతాల్లో ఈ మండలంలో విస్తరించి ఉండడం వలన శాంతిభద్రతలు కాపాడేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందుకు పోతామన్నారు. దారి దోపిడీలు , అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించేందుకు పోలీస్ బందోబస్తులను కట్టుదిట్టం చేస్తామన్నారు. మండలంలో గుర్తించబడిన రౌడీషీటర్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నుమానితులమీద వారి కదలికల మీద తాము డేగా కన్ను వేసి ఉంటామన్నారు. గ్రామాల్లో వీరి వలన శాంతిభద్రతలకు నష్టం వాటిల్లినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున గ్రామాల్లో ప్రజల భద్రతకు భంగం కలిగించే వారిమీద కఠినచర్యలుంటాయన్నారు. మండలంలో ప్రశాంత వాతావరణంలో పోలీసులు విధులు నిర్వహించేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. మండలంలో స్థానిక ఎస్ఐ విశ్వనాధరెడ్డి పనితీరు బాగుందని కితాబు ఇచ్చారు. ప్రజల్లో కూడా ఎస్ఐ విధినిర్వహణలో తనదైన శైలిలో ముద్ర వేసుకొని ఉన్నారన్నారు. ఈసందర్భంగా సిఐని పలువురు రాజకీయ నాయకులు, పోలీస్‌సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## రుద్రకోటలో మాజీ ఎమ్మెల్యే వంటేరుకు ఘనస్వాగతం



**కావలి, ఆగష్టు 4 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోటలో వెలిసివున్న శ్రీశ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్లకు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఒక్కసారిగా రుద్రకోటకు రావడంతో గ్రామస్తులు తరలివచ్చారు. ఆయనను దుశ్శాలువలతో, పూలమాలలతో భారీగా ముంచెత్తారు. రుద్రకోటతో ఆయనకు వున్న అనుబంధాన్ని ఒక్కసారిగా గుర్తు చేసుకున్నారు. కావలి మాజీ ఎమ్మెల్యేగా ఈ గ్రామానికి చేసిన సేవల్ని కొనియాడారు. పార్టీలకతీతంగా రుద్రకోట గ్రామంలోని అందరు ఆయనను కలుసుకున్నారు. ఎక్కువ సేపు ముచ్చటించారు.

## కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



కావలి, ఆగష్టు 4 ప్రభాతవార్త కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి పి.అంకయ్య తెలిపారు. ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో కావలి డిఇ ఆఫీస్ వద్ద వున్న సిఐటియు భవనంలో శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7వ తేది చలో తిరుపతి ఎపిఎస్‌సిడిసిఎల్ సియండి కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమంలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్మికులను విద్యుత్ సంస్థలోనే కొనసాగించాలని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీ ఇవ్వాలన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఇపిఎఫ్ నుండి జిపిఎఫ్‌కు మార్చాలని కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యుత్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో కాలయాపన చేస్తుందన్నారు. వారి సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులు చేసే పోరాటానికి సిఐటియు తమ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు నారాయణ, యూనియన్ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, రాష్ట్ర నాయకులు వెంకట్రావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ప్రయత్నాలు



**నెల్లూరు ఆగస్టు 4, ప్రభాతవార్త-వైద్యం:** వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామికంగా, అడ్డదారుల్లో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి విమర్శించారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో బీజేపీ కార్యాలయంలో కర్నాటి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావాలనే ఆలోచనతోనే ఓటర్ల మార్పులు చేర్పులు కార్యక్రమంలో వాలంటీర్లకి వైసీపీ ప్రభుత్వం తగిన ప్రాధాన్యతను కల్పించి, వారితో తమ పార్టీకి ఓట్లను అనుకూలంగా మార్చుకునేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. వైసీపీ ఎన్ని దురాగతాలకైనా పాల్పడి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 2024లో అధికారంలోకి రావాలని ప్రయత్నాలు మొదలుపెట్టిందని ఆంజనేయరెడ్డి వివరించారు. బీజేపీ ఆధ్వర్యంలో వాలంటీర్లను అడ్డుకుంటూ, ఓట్ల నమోదులో బిఎల్‌ఓలనే పరిమితం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వాలంటీర్లను ఓట్ల లిస్టు తయారీలో భాగస్వాములను చేస్తే దానిని ఉద్యమ రూపంలో అడ్డుకుంటామన్నారు. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ సంఘం దృష్టికి తీసుకెళ్లి అయినా వాలంటీర్ల భాగస్వామ్యాన్ని అడ్డుకుంటామన్నారు. గతంలో ఓట్ల మార్పులు చేర్పుల్లో ఎన్నో అవతవకలు జరిగాయని, ఒకే ఇంటి డోర్ నంబర్‌లో సుమారు 100 ఓట్లును కూడా నమోదు చేశారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే వాలంటీర్లను ఓటర్ లిస్టు చేర్పులు మార్పుల్లో వారి జోక్యం ఉండకూడదన్నారు. దీనిని అడ్డుకునేందకు రాష్ట్ర ఆధ్వర్యంలో వీటిని అడ్డుకుంటామన్నానరు. రాష్ట్ర ఉద్యోగులకు సైతం జీతాలు ఇవ్వలేని పరిస్థితన్నారు. ఈ నెల 10న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 15 పంచాయతీ ఆర్థిక సంఘ నిధులను రూ.8,600 కోట్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆయా పంచాయతీ సర్పంచుల ఖాతాల్లో నేరుగా జమ చేయాలని, లేనిపక్షంలో మా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్రీశ్వరీ ఆధ్యర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకతీతంగా సర్పంచులందరితో కలిసి ధర్నా చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాలం బుజ్జిరెడ్డి, నరసింహులునాయుడు, కందికట్ల రాజేశ్వరి, కుడుము గిరికుమార్‌గౌడ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**బిట్రగుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త :** బోగోలు సెక్టార్ పరిధిలోని కప్పరాళ్ళతిప్ప గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ నెల 1వ తేది నుండి జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి సౌజన్య ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని దీంతో బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా ఇచ్చే పోషకాహారం తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.అనిత, సూపర్‌వైజర్ కె.కోటేశ్వరమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రత్యూష, ఎఎన్‌యం మంగమ్మ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెడ్‌పి సిఇఒకి మాతృవియోగం

**సంగం ఆగష్టు 4 ప్రభాతవార్త:** జడ్‌పి సిఇఒ బి.చిరంజీవి మాతృమూర్తి భూపతి ఆదిలక్ష్మమ్మ స్వగ్రామమైన సంగం మండలం ఉడహౌస్‌పేట గ్రామంలో స్వర్గస్తులైయ్యారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి సిఇఒ కార్యాలయం పరిపాలనాధికారులు, కార్యలయసిబ్బంది, తదితరులు భూపతి ఆదిలక్ష్మమ్మ పార్థివదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.



## వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు సిటీ, ఆగస్టు 4,ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ 23వ డివిజన్ పడారుపల్లి వికలాంగుల కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో స్తానిక కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా)టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ క్రింద మూడు కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఐదు వందల గ్రాముల ఆయిల్ అటుకులు, బెల్లం, రాగిపిండి, వేరుశనగ చిక్కి, ఖర్జూరం, గుడ్లు, పాలు పోషకాహార పదార్థాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం సమాజం ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ పథకం ద్వారా పోషకాహార పదార్థాలను ఇంటి వద్దకే తల్లులకు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న సంపూర్ణ పోషణ సదుపాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాయపాలెం సెక్రటరీ సూపర్‌వైజర్ సుకన్య, మహిళా సంరక్షణ కార్యదర్శి బషీరున్నీషా, వెల్ఫేర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యదర్శి కల్పన, అంగన్‌వాడీ టీచర్ వెంకట సుబ్బమ్మ, ఆశా వర్కర్లు రజని, ఉమా, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు

## జాతీయ తల్లిపాల వారోత్సవాలు



**విడవలూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త :** మండలంలోని జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఊటుకూరు సెక్టార్ ముద్దివర్తి గ్రామం గాంధీ సంఘంలో కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణి ఈ కార్యక్రమానికి పాల్గొని ఆమె మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో పౌష్టికాహారమని, ప్రతి బాలింత ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారంతో పాటు, బాలింతల ఆరోగ్య పరిస్థితిని అంగన్‌వాడీ కార్యకర్తలను సంప్రదించి వారికి కావాల్సిన మందులను, పౌష్టికాహారాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదివర్తి పంచాయతీ అంగన్‌వాడీ టీచర్లు తిరుపతమ్మ, లావణ్య, రాజ సులోచన, శీనమ్మ, శారద, హేమలత, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రేబాలలో మెగా కంటి వైద్యశిబిరం



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నెల్లూరు వారి సౌజన్యంతో గ్రామ సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ అద్యక్షతన మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 150 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 60 మందికి సర్జరీలు అవసరం కాగా వారు నెల్లూరులోని ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారు సర్జిరీలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి కార్యనిర్వాహకులుగా మాజీ సర్పంచ్ పోశింరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ శివరామకృష్ణారెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్ ఆరుగుంట హరిప్రసాద్‌రెడ్డి, కోడూరు నిరంజన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బుబ్బా శశిదర్‌రెడ్డి, కనుపూరు మురళీరెడ్డి, మస్తానయ్య, పంచాయితీ సెక్రటరీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణపై అవగాహన- సూపర్‌వైజర్ సుమిత్ర



**విడవలూరు, ఆగష్టు 4,ప్రభాతవార్త :** మండలంలోని చౌకచర్ల పంచాయతీలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం సూపర్‌వైజర్ సుమిత్ర ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జాతీయ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, డాక్టర్ ప్రియ, మహిళ కానిస్టేబుల్ దేవసేన, సచివాలయం ఏఎన్ఎం మల్లేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆ ప్రాంత పరిధిలో ఉన్న తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా రికార్డు, రిజిస్టర్ నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో ఉన్న బాలింతలకు, గర్భవతులుకు పౌష్టికాహార విలువలపై అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.



## పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వాటిని పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులుగా తీర్చిదిద్దారని గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామం శ్రీనివాసపురం గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రభుత్వం విడుదల చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందు ఆలోచనతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించారన్నారు. ప్రస్తుతం అందజేస్తున్న ఈ కిట్లను గర్భవతులు, బాలింతలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న, ఉప సర్పంచ్ మోషా, పంచాయతీ కార్యదర్శి కరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు ఉన్నారు.

## ఎపిఎస్‌ఆర్‌టిసి కార్గో బుకింగ్ పాయింట్ ప్రారంభం



**కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఎపిఎస్‌ఆర్‌టిసి కార్గో బుకింగ్ పాయింట్‌ను కావలి పట్టణం జెండా చెట్టు సెంటర్ వద్ద ఆథరైజ్‌డ్ ఏజెంట్ మహ్మద్ కరీముల్లా ఆధ్వర్యంలో కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అరుణోదయ క్లాత్ మార్కెట్ అధ్యక్షులు చెన్న వెంకట సత్యనారాయణలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్టీసి కార్గో పాయింట్‌ను జెండా చెట్టు సెంటర్ వద్ద అందరికి అందుబాటులో వుండే విధంగా ప్రారంభించడం సంతోషంగా వుందన్నారు. ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలు ఆర్టీసి బస్టాండ్ రాకుండా వారి వస్తువులు ఇక్కడి నుండే ఆర్టీసి కార్గో సర్వీస్ ద్వారా సేవలను పొందవచ్చునని తెలిపారు. కార్గో పాయింట్ వద్దనే బస్సులు కూడా ఆగుతాయని ఇక్కడి నుండి పూర్తి కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. జెండా చెట్టు సెంటర్, పరిసర ప్రాంత ప్రజలు ఆర్టీసి కార్గో పాయింట్‌ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**అల్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని పురిణి పంచాయతీ నందు గల పురిణి కొత్తపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎ.రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు అమృతంతో సమానమని తెలిపారు. బిడ్డ పుట్టిన అరగంట లోపు తప్పకుండా తల్లి తన బిడ్డకు ముర్రు పాలు తాగించాలన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ ద్వారా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి, వైస్ ప్రెసిడెంట్ శీనయ్య, కృష్ణవేణి, పురిణి పంచాయతీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బెస్తపాళెం, కోనేటిమిట్ట, అంగన్‌వాడీ కేంద్రాలలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్ మోర్ల జయంతి, సిడిపిఒ జ్యోతి, ఎసిడిపిఒ టి.అరుణ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఒ అరుణ మాట్లాడుతు బిడ్డకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరమని అన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని ఆమె సూచించారు. ప్రతి గర్భవతి అయోడిన్ ఉప్పువాడాలని సూచించారు. పిల్లలు అయోడిన్ ఉప్పు వాడడం వల్ల చురుకుగా ఉంటారని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శకుంతల, ఎఎన్ఎం రమా, అంగన్‌వాడీ టీచర్ సిహెచ్ సిందు, పి సుమలత, కేశమ్మ, ఆషావర్కర్, గర్బవతులు ,వాలింటర్లు తల్లులు పాల్గొన్నారు. అధికారుల చేతులు మీదుగా గర్బవతులకు టిహెచ్‌ఆర్ పంపిణి చేయడం జరిగింది.

## బిడ్డకు తల్లిపాలు అమృతం వంటివి



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ అతిధులుగా కౌన్సిలర్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షేక్ షకిలా బేగం మాట్లాడుతు ఈకార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని అన్నారు. ప్రతి తల్లి బిడ్డకు తప్పకుండా ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. ముర్రుపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్య కరమని చెప్పారు. కొందరు తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించి అనారోగ్యాలపాలౌతున్నారని ఆమె తెలిపారు. బిడ్డకి తల్లిపాలు అమృతం వంటవి అని ఆమె పేర్కున్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి కూడా ఎక్కువగా ఉంటుందని ఆమె వివరించారు. ప్రతి తల్లి బిడ్డకు తప్పకుండా తల్లిపాలు ఇచ్చి తల్లి, బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాజమ్మ, మహిళా పోలీస్ సుమలత, ఆయా మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ రక్తగ్రూపును తెలుసుకొని వుండాలి



**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ రక్త గ్రూపును తెలుసుకొని వుండాలని కావలి శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక సంఘ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావు తెలిపారు. శుక్రవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పాఠశాలలోని ఎన్‌సిసి క్యాడెట్స్‌కు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సేవలను ఆయన కొనియాడారు. ఎన్‌సిసి ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్లడ్‌గ్రూప్ తెలుసుకొని వుండాలన్నారు. ఎప్పుడు రెడ్‌క్రాస్ సేవల్లో ముందుంటుందన్నారు. అన్ని రకాల క్యాన్సర్ పరీక్షలు నెల్లూరు రెడ్‌క్రాస్ తక్కువతో చేస్తున్నారన్నారు. ఆ సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయులు అంజాద్‌ఆలి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులకు అంచనాలు



**నెల్లూరు సిటీ, ఆగష్టు 4,ప్రభాతవార్త :** నెల్లూరు ఎస్‌టూ థియేటర్ నుంచి బృందావనం వరకు రోడ్లు, డ్రైన్ల మరమ్మతుల కోసం రెండున్నర కోట్ల రూపాయలతో అంచనాలను సిద్ధం చేశామని మాజీ మంత్రి, సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గంలోని 45వ డివిజన్ పొగతోటలో రూ.28లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ త్వరలో అన్ని పనులు పూర్తి చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు ముదిరెడ్డి వేదవతి, వేలూరు మహేష్, నీలి రాఘవరావు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**అల్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి గ్రామ పంచాయతీలోని జువ్వాగలక్ష్మీపురంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. స్థానికులు ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేసి పథకాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు జరిగిందంటేనే మాకు ఓటేయండని ఇచ్చిన మాటకు కట్టుబడి నవరత్న పథకాల ద్వారా సంక్షేమ పథకాలు పెద్దఎత్తున అందజేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం లాగా కల్లబొల్లి మాటలు చెప్పదని జగనన్న చెప్పిందే చేస్తారన్నారు. రాబోయే ఎన్నికలలో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్‌యాదవ్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

**అల్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని గోగులపల్లి 132 కెవి సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతులు నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అల్లూరు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సహకరించాలని అల్లూరు టౌన్ ఎఇ ఎస్.కె.షరీఫ్ తెలిపారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని చర్చి రోడ్డు ప్రాంతంలో శుక్రవారం కోవూరు మండలంలోని పొదుపు గ్రూపులకు స్త్రీనిధి చెక్కులు పంపిణీ చేయడమే కాకుండా ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న పొదుపు మహిళలకు నిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వం పొదుపు మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు మహిళల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. సున్నావడ్డీకే రుణాలు ఒక్కో గ్రూపులకు గతంలో 2 లక్షల మేర రుణాలు అందిస్తుండగా.. ప్రస్తుతం ఒక్కో గ్రూపుకు 20 లక్షల మేర రుణాలు అందించే స్థాయికి వచ్చిందన్నారు. పొదుపు మహిళలు కూడా బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా తిరిగి చెల్లించి వారి ఆర్థికాభివృద్ధిని ఘననీయంగా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్రమం తప్పకుండా బ్యాంకులకు చెల్లిస్తున్న గ్రూపులకు సున్నావడ్డీ కూడా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మహిళలకు ఇటువంటి మంచి పనులు చేసే ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం 78 మందికి స్త్రీనిధి ద్వారా 39 లక్షలు, హౌసింగ్ నిర్మాణం చేసుకుంటున్న 32 మందికి 10 లక్షల మేర రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లలిత, ఏపీఎం వెంకటస్వామి, ఉపసర్పంచ్ మైనుద్దీన్, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.






## మహాశక్తిలో పెరిగిన ధరలను వివరించండి



**నెల్లూరు ఆగస్టు 4, ప్రభాతవార్త-వైద్యం** మహాశక్తి చైతన్య రథయాత్ర ద్వారా వైసీపీ ప్రభుత్వంలో పెంచిన ధరలను మహిళలకు వివరించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం రూరల్ నియోజకవర్గంలో దేవరపాలెంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని పేర్కొన్నారు. దేవరపాలెం అభివృద్ధికి నాశక్తికి మించిన అభివృద్ధి చేశానన్నారు. మహిళలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాటస్థావరాలపై దాడి



తోటపల్లిగూడూరు, ఆగష్టు 4,ప్రభాతవార్త మండలంలోని రవీంద్రపుట్టపు పాలెం సముద్ర తీర ప్రాంతంలో పేకాట నిర్వహణ స్థావరంపై దాడులు జరిపి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తోటపల్లిగూడూరు ఎస్సై జంపాని కుమార్ తెలిపారు. ఈ దాడులలో అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వద్ద రూ.32,390లను స్వాధీన పరుచుకొని సీజ్ చేసినట్లు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






## పుంగనూరులో ప్రజాస్వామ్యం అపహాస్యం

**నెల్లూరు ఆగస్టు 4, ప్రభాతవార్త-వైద్యం** పుంగనూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైసీపీ అల్లరి మూకల దాడి ఆ పార్టీ పైశాచికత్వానికి పరాకాష్టని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. వైసీపీ, జగన్ ప్రభుత్వం నియంతృత్వ పాలనకి ఇది పరాకాష్టన్నారు. ప్రతిపక్షనేతల పర్యటన అంటే వైసీపీ ప్రభుత్వ గుండెల్లో గుబులు పుడుతోందని, టీడీపీ ప్రధాన నాయకుల పర్యటనలు ఎక్కడ జరిగినా వాటిని అడ్డుకోవాలని తాడేపల్లి నుంచి ఆదేశాలు అందుతున్నాయని ఆయన ఆరోపించారు. స్వాగతం పలికే స్వేచ్ఛ కూడా పుంగనూరులో లేదాని ప్రశ్నించారు. బీహార్ సంస్కృతికి రాయలసీమ ఫ్యాక్షనిజం అద్ది ప్రజలను పెద్దిరెడ్డి భయభ్రాంతులకు గురి చేస్తున్నామని విమర్శించారు. పెద్దిరెడ్డి రాక్షస వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లిలో అంగళ్ళు ఘటనతో మంత్రి పెద్దిరెడ్డి పతనానికి తొలి బీజం పడిందని బీద అన్నారు. వైసీపీ అల్లరిమూకలను అడ్డుకోవాల్సిన పోలీసులు శాంతి భద్రతలను గాలికి వదిలేసి చోద్యం చూడడం పోలీసువ్యవస్థకే సిగ్గుచేటన్నారు. దాడికి తెగబడిన అల్లరిమూకలను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రైవేటు కేసులు పెట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## సమస్యలు తెలుసుకునేందుకే గడగడపకు ప్రభుత్వం



కలువాయి ఆగష్టు 4 ప్రభాతవార్త ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్నారని వెంకటగిరి నియో జకవర్గసమన్వయకర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యునిటీ డవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకు మార్‌రెడ్డి తెలిపారు. కలువాయి లోని సచివాలయం -2 పరిధిలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కలువాయి జడ్పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్దిదారులకు ప్రభుత్వం ముద్రించిన బావుటాలను ప్రజలకు అందించారు. అనంతరం రాంకుమార్‌రెడ్డి విలేఖర్లతో మాట్లాడుతు మద్యవర్తులు,దళారులు లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలని పాదయాత్రలో ఇచ్చిన హామిలు నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి నవరత్నాల ద్వారా సంక్షేమపథకాలను లబ్దిదారులకు అందిస్తున్నారని అన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఆయనకు వైకాపా నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది,వైసిపి నాయకులు,కార్యకర్తలు ,అధికారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి సంక్రమించడం అధికమైంది

**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** ఆధునిక జీవనశైలి కారణంగా క్యాన్సర్ వ్యాధి సంక్రమించడం అధికమైందని నెల్లూరు రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ టి.లక్ష్మి తెలిపారు. శుక్రవారం జవహర్ భారతి ప్రాంగణంలోని ఎస్ఆర్ శంకరన్ హాలులో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఐదుగురిలో ఒకరికి క్యాన్సర్ వచ్చే అవకాశం వుందన్నారు. క్యాన్సర్‌ను మనమే కొని తెచ్చుకుంటున్నామన్నారు. ఇంటి తిండిని వదిలి బయట తిన్న ఆహారాన్ని భుజించడం, ఏ రూపంలో అయినా పొగాకు వాడకం క్యాన్సర్ ముప్పుకు కారకాలని వివరించారు. వివిధ వైరస్‌ల వల్ల కూడా క్యాన్సర్ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. పైకి ఆరోగ్యంగా కనిపించినా లోన క్యాన్సర్ దాగి వుండవచ్చునన్నారు. సంవత్సరానికి ఒకసారి తప్పక క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. నెల్లూరు రెడ్‌క్రాస్‌లో ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామన్నారు. రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధి గంగా కన్యాకుమారి మాట్లాడుతూ ప్రతి శుక్ర, శనివారాలలో అతి తక్కువ ఖర్చుతో క్యాన్సర్, ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జెబి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యం.శామ్యూల్‌రాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెబి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యనాయుడు, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, నెల్లూరు జిల్లా ప్రణాళిక బోర్డు సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, క్యాన్సర్ ఆసుప్రతి ప్రతినిధి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలందరు మంచి ఆహారం తీసుకోవాలి



**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** గర్భిణీలందరూ మంచి ఆహారం తీసుకోవాలని, అప్పుడు పుట్టే పిల్లలు పుష్టిగా ఆరోగ్యంగా వుంటారని సిడిపివో సౌజన్య తెలిపారు. కావలి కచ్చేరిమిట్ట 20వ వార్డు అంగన్‌వాడీ స్కూలులో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలింతలు కూడా పౌష్టికాహారం తీసుకుంటే పాలు బాగా పడి పిల్లలు ఆరోగ్యంగా వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత తిరివీధి ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సియం జగన్మోహన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ వారోత్సవాలలో అందరు పాల్గొని గర్భిణీలకు,బాలింతలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 50 మంది గర్భిణీలకు తిరివీధి ప్రసాద్ సొంత నిధులతో జాకెట్లు, పండ్లు,పసుపు, కుంకుమ అందజేసి ఆశీర్వదించారు.అక్కడ వున్న పిల్లలందరికి బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. అందరు తిరివీధిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విన్సెంట్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత దేగా శింగయ్య మృతదేహానికి నివాళులర్పించిన బొల్లినేని



కొండాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మండలంలోని సత్యవోలు గ్రామానికి చెందిన దేగా శింగయ్య గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు శింగయ్య మృతదేహాన్ని సత్యవోలులోని ఆయన స్వగృహానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న ఉదయగిరి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు శుక్రవారం సత్యవోలుకు వెళ్లి శింగయ్య మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లినేనితో పాటు సత్యవోలు మాజీ సర్పంచ్ గద్దె రాగయ్య, మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్, జిల్లా అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ చెరుకూరి వెంకట్రాది, యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ, మండల బిసి సెల్ అధ్యక్షుల మద్దసాని శ్రీనివాసులు, చాగంటి కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పాలితిన్ కవర్ల తయారీ; పంచాయితీ నోటీసు.




**కలిగిరి, ఆగష్టు4, ప్రభాతవార్త;** కలిగిరిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాలిథీన్ కవర్ల తయారీ వ్యక్తని గుర్తించి కలిగిరి పంచాయితీ శుక్రవారం నోటీసులు జారీచేసింది.కలిగిరి పంచాయితీ కార్యదర్శి పి. చెంచుక్రిష్ణారెడ్డి తెలిపిన వివరాలమేరకు మండలకేంద్రమైన కలిగిరిలోనికావలి ,ఉదయగిరి రోడ్డుసమీపంలో రావూరు పెంచిల నరిశింహారెడ్డి అనేవ్యక్తి ప్రభుత్వం నుండికానీ, పంచాయితీ నుండికానీ అనుమతులు లేకుండా గత కొన్నిరోజులుగా 120మైక్రోన్స్ కన్నా తక్కువ ప్లాస్టిక్ కలిగిన ప్రభుత్వ నిషేదిత కవర్ల మిషనరీఏర్పాటు చేసి కవర్లు తయారు చేస్తున్నట్లు కలిగిరి పంచాయితీ దృష్టికి వచ్చిందన్నారు. విషయంతెలుసుకొని తమ శిబ్బందితో కవర్ల తయారీ కేంద్రానికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. తయారీదారుడైన రావూరి పెంచిల నరిశింహారెడ్డికి నోటీసు అందజేయడమేకాకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా తయారీ చేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తప్పవన్నారు.పంచాయితీ కార్యదర్శి వెంట సచివాలయం2 పంచాయితీకార్యదర్శి అశోక్ తదితర శిబ్బంది పాల్గొన్నారు.